డా.వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( స్వయం ప్రతిపత్తి), విశాఖపట్నం

బి.ఎ., బి.కాం. , బి.యస్సీ., కోర్సులు ,

అంశం: జనరల్ తెలుగు సెమిస్టర్ -1 కోర్సు -1: ప్రాచీన తెలుగు కవిత్వం

సమయం:3 గం. మాదిరి ప్రశ్నాపత్రం మార్కులు:75

*అ. ఈ క్రింది వాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయండి.* *1 x 8 = 8 మా*

వదలక బుద్ధి నంతరరివర్గము నోర్చి జితేంద్రియుండ వై
మొదలన దేశకాలబలముల్ మఱి దైవబలంబుఁ గల్గి భూ
విదిత బలుండవై యహితవీరుల నోర్వఁగ నుత్సహింతె దు
ర్మద మలినాంధ చిత్తులఁ బ్రమత్తుల నింద్రియనిర్జితాత్ములన్.

(లేదా)

రాజగృహంబుకంటె నభిరామముగా నిలు గట్టఁ గూడ, దే
యోజ నృపాలుఁ డాకృతికి నొప్పగు వేషము లాచరించు, నే
యోజ విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు, నే
యోజ విదగ్ధుఁడై పలుకు; నొద్దులకుం దగ దట్లు సేయఁగన్.

*ఆ. ఈ క్రింది వాటిలో ఒక పద్యాన్ని రాయండి.* *1 x 3 = 3 మా.*

1. ఉత్తమమధ్యమాధమ............దప్పకుండగన్.

(లేదా)

2. సురకాంతల్........................ మత్తేభ కుంభస్తనీ!

*ఇ.ఈ క్రిందివాటిలో నాలుగింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.* *4 x 3 = 12 మా.*

1. నెగ్గొనరించు నతడు శక్రుండైనన్.
2. ఆ క్షణము వచ్చె ద్రిలోక భయంకరాకృతిన్.
3. జగతీవల్లభునకతడు సమ్మాన్యుదగున్.
4. చిత్రంబు గాగుల్చె సేనలనెల్ల.